

● భోగి మంటలు వెలిగిస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

87 రోజులు ఓపిక పట్టండి

- అమరావతికి అంతా శుభ గడియలే
- అమరావతి అందరిదీ.. దానితోనే సంపద సృష్టి
- ఉమ్మడి ప్రభుత్వంలో బంగారం లాంటి రాజధాని నిర్మాణం
- 'భోగి సంకల్పం' కార్యక్రమంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్
- మందడంలో అట్టహాసంగా టీడీపీ - జనసేన భోగి వేడుకలు



పందెం కోళ్లతో చంద్రబాబు, పవన్

తుళ్లూరు/గుంటూరు, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): '87 రోజులు ఓపిక పట్టండి.. అమరావతి నుంచే ప్రజా పాలన మొదలవుతుంది. రాష్ట్రంలో వచ్చేది జనసేన- టీడీపీ ప్రభుత్వమే. మన ప్రభుత్వం వచ్చాక బంగారంలాంటి రాజధానిని నిర్మించుకుం దాం. టీడీపీ జన సేన ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కష్టాలు తీర్చడానికి పనిచేస్తుంది..' 'ఏం అనుమానం వద్దు.. మంచి రోజులు వస్తున్నాయి. శుభ గడి యలు తలుపు తడుతున్నాయి. వైసీపీ విముక్త రాష్ట్రం కోసం అంద రూ ఒకదారిలోకి రావాలి..' అని టీడీపీ, జన సేన అధి నేతలు చంద్ర బాబునాయుడు, పవన్ కల్యాణ్ తెలిపారు. రాజధాని గ్రామమైన మందడంలో ఆదివారం 'తెలుగుదేశం- జనసేన భోగి సంకల్పం' అట్టహాసంగా జరిగింది. రైతులు, మహిళలు, రైతుకూలీలు, ఇరు పార్టీల కార్యకర్తలు, నేతలు భారీగా తరలిరావడంతో మందడంలోని గోల్డెన్‌రూల్ హైస్కూలు ప్రాంగణంలో ఆదివారం తెల్లవారుజాము నుంచే సందడి నెలకొంది. తొలుత భోగి మంటలు వేసి చీకటి జీవో ప్రతులను తగలబెట్టారు. మహిళలు వేసిన సంక్రాంతి ముగ్గులను పరిశీలించిన ఇరు పార్టీల అధినేతలు వారిని అభినం దించారు. గంగి రెద్దులు, జోడెడ్ల బండిని పరిశీలించి, మహిళలు చేసిన పొంగళ్లు రుచిచూశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అమరావతి దుస్థితిని చూస్తే ఆవేదన, ఆందోళన కలుగుతోందన్నారు. భస్మా సురుడికి భోళా శంకరుడు వరమిచ్చినట్లు ప్రజ లంతా జగన్‌కు వరమిస్తే, భస్మా సురుడిలా జగన్ అన్నివర్గాల ప్రజల నెత్తిన చేతులు పెట్టాడన్నారు. పండు గ భోగి కాగా పాలకుడు మానసిక రోగి అన్నా రు. పోలీసులు చర్యలు తీసు కోవాల్సి వస్తే మానసిక రోగమున్న జగన్‌పై తీసుకోవాలే కాని ప్రజల పై కాదని చెప్పారు. అం గన్‌వాడీలను పండుగ రోజుల్లో రోడ్లపైకి తెచ్చిన ఘనత జగన్‌దన్నారు. అమరావతిలో పోలీసులు చేసిన అరాచకాలు రాక్షసులు కూడా చేసి ఉండరన్నారు. రేపటి రోజున వాళ్లే రైతులకు సెల్యూట్ చేస్తారని, అలా చేయిస్తానని హామీ ఇచ్చారు. అమరావతిలో 35 వేల ఎకరాలున్నా యని, అది 3 లక్షల కోట్ల సంపద కాగా దానిని జగన్ పాడుబెట్టాడని, దానిని వినియో గించుకునే మనం సంపద సృష్టించి ప్రజలకు ఇస్తామని తెలిపారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ వైసీపీ మళ్లీ వస్తే రాష్ట్రంలో అంధకారం నెలకొంటుందన్నారు. టీడీపీ జనసేన ప్రభు త్వం ఏర్పడుతుందని, అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా ఉండి అభివృద్ధి కొనగుతుందన్నారు. వచ్చే సంక్రాంతి వేడుకలు ఇక్కడే ఉమ్మడి ప్రభుత్వంలో అద్భుతంగా జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ, జనసేన నేతలు వర్ల రామయ్య, బుద్దా వెం కన్న, మాగంటి బాబు, నాదెండ్ల మనోహర్, తెనాలి శ్రావణ్‌కుమార్, కోవెలమూడి నాని, నసీర్, డేగల ప్రభాకర్, బూర్ల రామాంజనేయులు, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, కొలికపూడి శ్రీని వాసరావు, పువ్వాడ సుధాకర్, వేములకొండ శ్రీని వాస్, మన్నవ వంశీకృష్ణ, ఈరంటి బాబు, రాజధాని రైతులు, రైతు కూలీలు, మహిళలు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్



మహిళల పొంగళ్లు

ఆత్మీయ సమావేశం అపూర్వం

- సంక్రాంతి శోభతో అలరించిన సమావేశం
- దాచేపల్లిలో యరపతినేని ఆధ్వర్యంలో నిర్వహణ



బసవన్నలతో యరపతినేని శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

దాచేపల్లి, జనవరి 14: నియోజకవర్గానికి చెంది వివిధ రంగాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన యువతీ యువకులతో ఆదివారం దాచేపల్లిలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం అపూర్వంగా సాగింది. ఈ ఆత్మీయ సమావేశానికి దేశ విదేశాల్లో ఉన్న ఉద్యోగులు, యువకులు తరలివచ్చారు. సమావేశానికి నియోజకవర్గానికి చెందిన యువతీయువకులు సుమారు 4 వేల మంది కి పైగా హాజరయ్యారు. గంగిరెద్దుల ఆట, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి శోభతో ఆత్మీయ సమావేశం శోభి ల్లింది. ప్రత్యేక వంటకాలతో హాజరైనవారికి విందు భోజనం ఏర్పాటు చేశారు. భోగి రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో పాట లు, నృత్యాలతో యువతలో జోష్ నింపింది. యరపతినేని పర్యవేక్షణలో ఆయా కార్యక్ర మాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ని యోజకవర్గంలో 3 వేల కోట్లతో అభివృద్ధి చే శానని వివరించారు. అపార అనుభవం కలి గిన చంద్రబాబును ఎన్నుకోకపోవడంతో నా లుగున్నరేళ్లుగా ప్రజలు అనేక ఇబ్బందులు అనుభవిస్తున్నారన్నారు. అరాచకాలకు పాల్ప డిన కొందరు వైసీపీ నేతలు ఇప్పటికైనా మా రకపోతే ఇత్తడేనన్నారు. యువతకు రానున్న టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత కల్పి స్తామని హామీ ఇచ్చారు. గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. హలో గురజాల.. బైబై కాసు.. బైబై వైసీపీ అనేలా ప్రతిఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు, నేత బోనబోయిన శ్రీనివాసరావు పిలుపిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి


సాయిబాబు (ఫైల్)

నకరికల్లు, జనవరి 14: అద్దంకి-నార్కెట్ పల్లి ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలీసుశాఖలో హోం గార్డుగా విధులు నిర్వహిస్తున్న గుండ్లపల్లి గ్రామానికి చెందిన కొలుముల సాయిబాబు (35) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొలుముల సాయిబాబు నరసరావుపేటలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తుంటాడు. స్వగ్రామమైన నకరిక ల్లు మండలం గుండ్లపల్లి వెళ్ళి గుండ్లపల్లి నుంచి నరసరావు పేటలో విధులకు హాజరయ్యేందుకు బైక్‌పై బయలుదేరాడు. ఇతనితో పాటు కానిస్టేబుల్ మరొక బైక్‌పై దుర్గి వెళ్ళివస్తూ నరసరావుపేటకు బయలుదేరాడు. వీరిద్దరు నకరికల్లు ఫ్లై ఓవర్ దిగువున పక్క పక్కనే బైక్‌లు నడుపుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో ఒకరి బైక్ హ్యాండిల్ మరొక బైక్ హ్యాండిల్‌కు తగలటం తో రోడ్డుపై కుడి వైపున వున్న సాయిబాబు బైక్ పైనుంచి కింద పడ్డాడు. అదే సమయంలో పిడుగురాళ్ళ వైపు నుంచి వస్తున్న లారీ సాయిబాబు మీదుగా వెళ్ళటంతో అతను మృతి చెందాడు. మరో బైక్‌పై వెళ్తున్న కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. నకరికల్లు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రంగబాబు మాటలు కరెక్ట్ కాదు

- చంద్రబాబు, లోకేశ్‌తో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు
- రంగబాబు ఆ విధంగా మాట్లాడటం సరి కాదు
- మేం తెలుగుదేశంలోనే ఉన్నాం.... ఉంటాం
- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి శైలజ

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 14: రాయపాటి కుటుంబం అంటే మొదటి నుంచి ఒకే కుటుంబంగా ఉండే వారం... ఇప్పుడు రాయపాటి కుటుంబంలో కలహాలు వచ్చాయి.... రంగబాబు రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తుంది.... చంద్రబాబు, లోకేశ్ పట్ల రంగ బాబు ఆ విధంగా మాట్లాడటం కరెక్ట్ కాదని మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ ఖండించారు. ఆదివారం గుంటూరులో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ రంగ బాబు ఆ విధంగా మాట్లాడటం మంచిది కాదన్నారు. మేమంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని.... ఉంటామని కూడా ఆయన స్పష్టం చేశారు. ఎప్పుడు కూడా ఎవరి గురించి తక్కువచేసి మాట్లాడింది లేదన్నారు. తెలుగు దేశం పార్టీపై రంగబాబు అభిప్రాయం కరెక్ట్‌గా లేదని తెలిపారు. రంగబాబు వ్యాఖ్యల పట్ల కుటుంబ సభ్యుల మంతా బాధపడుతున్నామన్నారు. రంగబాబు ఆలోచన అభిప్రాయం ఏమిటో తెలియదని అన్నారు. రంగబాబు తెలుగుదేశంపై ఆ విధంగా వ్యాఖ్యానించడం బాధ కలిగించిందని అన్నారు. మా అన్నయ్య (మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు) కూడా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని, ఆయనకు కూడా వైసీపీలోకి వెళ్లే ఆలోచన లేదని చెప్పారన్నారు. రంగబాబు కొద్దిగా మిస్ అండర్ స్టాండ్ అయ్యారని, అది మంచి పద్ధతి కాదని మేమంతా చెప్పామన్నారు. మా కుమార్తె శైలజతోపాటు మా కుటుంబ సభ్యులకు వేరే ఆలోచన లేదని, మా అందరిది ఒకటే ఆలోచనని.... తెలుగుదేశంలోనే ఉంటామని.... కొనసాగుతామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.


ప్రసంగిస్తున్న డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి శైలజ

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లతో మాకు ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని తెలిపారు. ఏదైనా వారితో మాకు విభేదాలు ఉంటే ఓపెన్‌గా చెప్పుకునే అవకాశం కూడా ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు. అమరావతి పరిరక్షణ సమితి నాయకురాలు రాయపాటి శైలజ మాట్లాడుతూ రాయపాటి కుటుంబం పట్ల గుంటూరు జిల్లాలో మంచి అభిప్రాయం ఉందన్నారు. రంగబాబు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. రంగబాబు చేసిన వ్యాఖ్యలు కేవలం ఆయన వ్యక్తిగతం మాత్రమేనని తెలిపారు. అమరావతి పరిరక్షణ సమితిపై రంగబాబు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని, వాటిని ఖండిస్తున్నామన్నారు. సమితి దగ్గర విరాళాలు, చందాలకు సంబంధించి అన్ని లెక్కలు ఉన్నాయని, బ్యాంకు వివరాలు కూడా మా వద్ద ఉన్నాయన్నారు. అమరావతి రాజధానిని కాపాడుకునేందుకు మాత్రమే తమ ఉద్యమం చేపట్టామని ఆమె తెలిపారు. రాయపాటి సాంబశివరావు కూడా టీడీపీని వదలరని శైలజ స్పష్టం చేశారు.

పాపినేని వారి ఇంట కొలువు తీరిన సంబరం

- బాపట్లలో బొమ్మల కొలువు

బాపట్ల, జనవరి 14: బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో పాపినేని వారి ఇంట బొమ్మలు కొలువు తీరాయి. అందమైన బొమ్మల అలంకారాన్ని నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ నిర్వహిస్తున్నారు. వేలాది బొమ్మలు సేకరించి ఆ ఇంట ప్రదర్శించటం ఆనవాయితీగా వస్తున్నది. సంక్రాంతి పర్వదినాలలో ఆకర్షణీయమైన బొమ్మల కొలువు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. బాపట్లకు చెందిన పాపినేని ధనలక్ష్మీ కుటుంబం 1984 నుంచి వివిధ రకాల బొమ్మలు సేకరించటం మొదలు పెట్టారు. విహారయాత్రకు వెళ్ళిన ప్రతిసారి కొన్ని బొమ్మలు తీసుకురావటం, ఇంట్లో ప్రదర్శనగా ఉంచటం చేస్తున్నారు. ఒకప్పుడు 10 బొమ్మలతో ప్రారంభించిన ఈ కార్యక్రమం వేల బొమ్మలతో ఇప్పుడు కొలువుతీరాయి. ప్రకృతి రమణీయత ఉట్టిపడే అందాలు, ఆరుగాలం శ్రమించే అన్నదాతలు, రమణీయ దృశ్యాలు, దేవాలయాలు, దేవుళ్ళబొమ్మలు, వివిధ రాష్ట్రాలలో ఉన్న సుప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు, పల్లె వాతావరణం ప్రతిబింబించేలా దృశ్యాలు ముఖ్యంగా మత సామరస్యాన్ని చాటిచెప్పే అందమైన బొమ్మలు ఇక్కడకు తిలకించటానికి వచ్చేవారికి కనువిందు చేస్తున్నాయి. ప్రతియేట సంక్రాంతి, కనుమ పర్వదినాలలో బొమ్మలు ప్రదర్శిస్తున్నట్లు ధనలక్ష్మీ తెలిపారు. కుటుంబ సభ్యులంతా కలిసి వేడుకగా జరుపుకుంటున్నారు. బొమ్మల కొలువు తిలకించేందుకు పరిసర ప్రాంత మహిళలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. ఈనెల 15వ తేదీ వరకు బొమ్మల కొలువు అందుబాటులో ఉంటుందని పాపినేని ధనలక్ష్మీ, పాపినేని రాధాకృష్ణ, పాపినేని నాగదేవి ప్రసాద్‌లు తెలిపారు. సాయంత్రం 6 గంటలు నుంచి 10 వరకు బొమ్మల కొలువు దర్శించవచ్చు అన్నారు.


బాపట్ల పట్టణంలోని పాపినేని వారి ఇంట ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు


మూల్యం, హక్కు నాటికలలోని సన్నివేశాలు

నాటికలు సామాజిక కర దీపికలు

ఫిరంగిపురం, జనవరి 14: నాటికలు సామాజిక కరదీపికలని డాక్టర్ నెల్లూరి రమేష్ అన్నారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో అభిన య నాటక పరిషత్ రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో రెండో రోజు ఆదివారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజం హితం కోరేవే నాటికలన్నారు. జిల్లా కమ్మజన సేవాసమితి గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి బలరామకృష్ణయ్య మాట్లా డుతూ సమాజంలోని మూడాచారాలను పారద్రోలి దేశ సంస్కృతి, సంప్రదా యాలు, దేశగౌరవాన్ని ఇనుమడించేలా చేస్తాయన్నారు. సభకు నాటక కళాపరి షత్ అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభలో హైకోర్టు అడ్వకేట్ తూము వేణు, డాక్టర్ కాకుమాను నాగేశ్వరరావు, క్రోసూరు సుబ్బారావులు పాల్గొన్నారు.

అలరించిన మూల్యం నాటిక

మహిళను సాటి మనిషిగా గుర్తించకపోవటం, గౌరవించకపోవటం అమానుషం. లింగ అసమానతను చూపటం, హక్కుల హననాన్ని మహిళలు ఇంకా భరించాలా?, ఇలాంటి దారుణాలకు ఎదురొడ్డి పోరాడిన వీర మహిళ గాథ మూల్యం నాటిక. దర్శకత్వం డాక్టర్ వెంకట గోవాడ, రచన సింహ ప్రసాదులు చేశారు.

హక్కు నాటిక

ఆడ పడుచులకు హక్కులు బంధాల కోసం, ప్రేమాను రాగాల కోసం ఉండాలనే కాని చిల్లర నాణాల కోసం, రంగు కాగితాల కోసం కాదన్న సందేశాత్మక నాటికగా హక్కు నాటికను ప్రదర్శించారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

నకరికల్లు, జనవరి 14: భార్య కాపురానికి రాలేదని మనస్తాపానికి గురైన భర్త ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇది. ఏఎస్‌ఐ బీ ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం... నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన మెరుగుమల్ల అనీల్‌బాబుకు పిడుగురాళ్ళ మండలం జానపాడు గ్రామానికి చెందిన భార్గవితో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు కాగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో భార్గవి పుట్టింటికి వెళ్ళిపోయి జానపాడులో నివాసం ఉంటోంది. కుంకలగుంట వచ్చి తనతో జీవనం సాగించాలని భర్త అనీల్‌బాబు భార్య భార్గవిని కోరాడు. అందుకు భార్గవి నిరాకరించింది. మనస్తాపానికి గురైన అనీల్‌బాబు శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో ఫ్యానుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్‌ఐ ప్రసాదరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి...

తాడికొండ, జనవరి 14: కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాడికొండ మండలం గరికపాడు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరికపాడు గ్రామానికి చెందిన గరికపాటి మోజెస్(26)కు నరసరావుపేటకు చెందిన సుష్మాతో గత సంవత్సరం వివాహం జరిగింది. వివాహం జరిగినప్పటి నుంచి భార్య భర్తల మధ్య నిత్యం గొడవలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో భర్తపై సుష్మా నరసారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో మనస్థాపం చెందిన మోజెస్ ఇంటిలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి గతంలో మరో వివాహం జరిగింది. మృతుడి తల్లి దీవెనమ్మ తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు.

భారీ స్థాయిలో అక్రమ మద్యం స్వాధీనం

నరసరావుపేట లీగల్, జనవరి 14: భారీ స్థాయిలో గోవా రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యాన్ని శనివారం రాత్రి పట్టణంలోని బరంపేటలో గల వినాయక దేవాలయం సమీపంలో స్వాధీనం చేసుకున్నట్లు నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ దుర్గాప్రసాదు ఆదివారం తెలిపారు. నరసరావుపేట ఎస్‌ఈబీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ కమిషనర్, నరసరావుపేట పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి దాడులు నిర్వహించగా ఓ ద్విచక్రవాహనంపై ఇరువురు వ్యక్తులు 143 గోవా రాష్ట్రానికి చెందిన మద్యం సీసాలను కలిగి యున్నారన్నారు. వారిలో ఓ వ్యక్తి తమ సిబ్బంది రాకను గమనించి పారిపోయాడన్నారు. పిడుగురాళ్ళ మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన జరపాల చంటినాయక్‌ను అరెస్టు చేశామని, అతని నుంచి 143 మద్యం సీసాలు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పారిపోయిన నిందితుడు సంతమాగులూరు మండలం తంగేడుమల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి కిరణ్‌గా గుర్తించామన్నారు. త్వరలో అతన్ని కూడా అరెస్టు చేస్తామన్నారు. ఈ దాడుల్లో ఎస్‌ఈబీ ఎస్‌ఐలు సురేంద్రబాబు, మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు ఆయన తెలిపారు.


స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు, నిందితుడితో ఈఎస్ దుర్గాప్రసాదు, సిబ్బంది

ద్విచక్ర వాహనాల ఢీ - ఒకరి మృతి

నకరికల్లు, జనవరి 14: అద్దంకి-నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. ఏఎస్‌ఐ బీ ప్రసాదరావు కథనం ప్రకారం అడ్డరో డ్డు గ్రామానికి చెందిన బైరెడ్డి ఆదినారాయణరెడ్డి అడ్డరోడ్డులోని పెట్రోలు బంకులో పెట్రోల్ కొట్టించుకొని రొంపిచర్ల వైపు బయలుదేరాడు. అదే సమయంలో రొంపిచర్ల వైపు నుంచి ఎదురుగా వస్తున్న యువకుడి బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆదినారాయణ రెడ్డి మృతిచెందాడు. మృతుని తండ్రి తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంటూరు మీదగా మూడు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా మూడు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు డీఆర్ఎం ఎం రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెం.07066 సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు ఈ నెల 17వ తేదీ రాత్రి 7 గంటలకు బయలుదేరి సత్తెనపల్లి, గుంటూరు మీదగా మరుసటి రోజు ఉదయం 7.10కి కాకినాడ టౌన్‌కు చేరుకొంటుంది. నెం.07067 కాకినాడ టౌన్ - సికింద్రాబాద్ రైలు ఈ నెల 18న రాత్రి 9 గంటలకు బయలుదేరి గుంటూరు, సత్తెనపల్లి మీదగా మరుసటి రోజు ఉదయం 8.50కి సికింద్రాబాద్ చేరుకొంటుంది. నెం.07251 నరసపూర్ - సికింద్రాబాద్ రైలు ఈ నెల 17న సాయంత్రం 6 గంటలకు బయలుదేరి గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదగా మరుసటి రోజు ఉదయం 4.50కి సికింద్రాబాద్ చేరుకొంటుందని డీఆర్ఎం తెలిపారు.

మంత్రి అంబటికి వైసీపీ ఎంపీటీసీ శాపనార్థాలు

సత్తెనపల్లి, జనవరి 14: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుపై పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం పెద్దమక్కెనకు చెందిన వైసీపీ ఎంపీటీసీ సభ్యురాలు యాంపాటి విజయకుమారి ఆదివారం ఫైర్ అయ్యారు. ఆయనకు శాపనార్థాలు పెట్టారు. మంత్రి అంబటికి ఇదే ఆఖరి సంక్రాంతి అని విజయకుమారి మండిపడ్డారు. అంబటి గెలుపు కోసం ఎన్నికల్లో లక్షలు ఖర్చు చేశామని ఎంపీటీసీ అయిన తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా బైటవాళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారని, మా ఊసురు తగిలి నాశనం అవుతావంటూ మంత్రికి శాపనార్థాలు పెట్టింది. ఆయన గెలుపు కోసం ఎంతో పనిచేసినా తమను హేళనగా మాట్లాడారని ఆమె పేర్కొంది. వైసీపీ కోసం కష్టపడిన ఎంపీటీసీ, సర్పంచ్‌లను అంబటి బాధపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి అంబటి రాంబాబుకు ఇదే ఆఖరి సంక్రాంతి అవుతుందన్నారు.

టెంట్ హౌస్‌లో అగ్ని ప్రమాదం

- రూ.5 లక్షల విలువైన సామాన్లు దగ్ధం

యడ్లపాడు, జనవరి 14: యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంలో గల ఓ టెంట్ హౌస్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన చిన్న నరేష్ గత పదేళ్ళుగా బోయపాలెం నుంచి ఉన్నవ వెళ్ళు మార్గం పక్కన ఓ పెంకుటిల్లును అద్దెకు తీసుకుని టెంట్ హౌస్‌ను నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి ఒంటి గంట సమయంలో టెంట్ హౌస్ నుంచి ఒక్కసారిగా మంటలు రావడంతో గమనించిన చుట్టుపక్కల వారు చిలకలూరిపేట అగ్నిమాపక కేంద్రంకు సమాచారం ఇచ్చా రు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో రూ.5లక్షల విలువైన టెంట్ సామాన్లు దగ్ధమయ్యాయి. షార్ట్‌సర్క్యూట్‌తో ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు.



వెంకటపాలెం శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

మూడు ముక్కల ఆటతో పండగ రోజూ రోడ్డుపై నిలబెట్టారు

- రాజధానికి భూములివ్వటమే నేరమా?
- కౌలు ఇవ్వమంటే కోర్టు మెట్లు ఎక్కమంటున్నారు..
- 1489వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, జనవరి 14: మూడు ముక్కల ఆటతో రాజధాని రైతులకు నిద్ర లేకుండా సీఎం జగన్‌రెడ్డి చేశాడని రాజధాని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ రోజులలో కూడా రోడ్డు మీద రైతులను నిలబెట్టిన ఘనత జగన్‌దేనన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు ఆదివారం నాటికి 1489వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ, కౌళ్లు చెల్లించమంటే కోర్టు మెట్లెక్కండి అని చెపుతున్నట్టుగా ఉందన్నారు. సకాలంలో కౌళ్లు ఇవ్వకపోవటంతో పండగలు, శుభకార్యాలు, పిల్లల చదువులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. రాజధానికి 33వేల ఎకరాలు ఇవ్వటమే నేరం అన్నట్టుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీరు ఉందని అన్నారు. అమరావతి అభివృద్ధి నిలిపివేత రాష్ట్ర ప్రగతికి అవరోధమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రానికైనా రాజధానే ప్రధాన ఆదాయ వనరు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో అధిక రెవెన్యూ ఆ రాష్ట్రానికి లభిస్తున్నదని తెలిపారు. అమరావతిని నిర్వీర్యం చేయటంతో రాష్ట్రాభివృద్ధి కూడా ప్రశ్నార్థకమైందని పేర్కొన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు.

అంబటిని వెంటాడుతున్న అసమ్మతి

- సత్తెనపల్లిలో భేటీ.. భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- అంబటిపై సీఎంకు ఫిర్యాదు చేసేందుకు నేతలు సిద్ధం


అంబటికి వ్యతిరేకంగా సత్తెనపల్లిలో సమావేశమైన వైసీపీ నేతలు

సత్తెనపల్లి, జనవరి 14: ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో సత్తెనపల్లి నియోజక వర్గంలో మంత్రి అంబటి రాంబాబును అసమ్మతి వర్గం వెంటాడుతోంది. పట్టణంలో ఒకవైపు మంత్రి అంబటి రాంబాబు సంక్రాంతి సంబరాల్లో ఉంటే మరో పక్క అసమ్మతి నేతలు ఆయనకు వ్యతిరేకంగా సమావేశం కావడం విశేషం. భోగి పండుగనాడు కూడా అంబటిని వైసీపీ అసమ్మతి వర్గం వెంటాడింది. ఆయనకు వ్యతిరేకంగా అసమ్మతి వర్గం గళం విప్పేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఆదివారం పట్టణంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అంబటి వ్యతిరేకవర్గంలోని ఎంపీటీసీలు, నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. గత రాత్రి కూడా సత్తెనపల్లి మండలం గుండ్లూరు గ్రామంలో అంబటికి వ్యతిరేకవర్గం సమావేశ మైంది. అంబటి వద్దు, జగన్ ముద్దు అంటూ సమావేశంలో పాల్గొన్న నాయకులు తీర్మానించుకున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇస్తే రాజీనామా చేయాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కొందరు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. రెండు రోజుల్లో మంత్రి అంబటికి వ్యతిరేకంగా కార్యాచరణ చేపట్టనున్నట్లు సమాచారం. పండుగ అనంతరం సీఎం జగన్‌ను కలసి తమ నిర్ణయాన్ని వెల్లడించడానికి అసమ్మతి నేతలు సిద్ధమయ్యారు. అంబటికి వ్యతిరేకంగా సమావేశ మైన వారిలో పెదమక్కెన ఎంపీటీసీ యాంపాటి విజయకుమారి కోటిరెడ్డి, అబ్బూరు ఎంపీటీసీ యార్లగడ్డ అలేఖ్య కృపాకరరావు, నందిగామ ఎంపీటీసీ సయ్యద్ సీమా రఫీ, పాకాలపాడు ఎంపీటీసీ కాల్వపల్లి రమేష్‌రెడ్డి, గుడిపూడి ఎంపీటీసీ వజ్రాల రోసిరెడ్డి, కొమెరపూడి ఎంపీటీసీ సంకటి మహేంద్ర, గోగులపాడు సర్పంచ్ గంజి భూలక్ష్మి విజయ్, కొమెరపూడి సర్పంచ్ కొరివి అనీల్‌కుమార్, మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సత్తెనపల్లి 11వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, ముప్పాళ్ళ మండలం రుద్రవరం ప్రెసిడెంట్ ఆర్ వెంకటకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇందూరి నరసింహారెడ్డి, చాగంటివారిపాలెం మాజీ సర్పంచ్‌లు మదిర వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ వనమాల బ్రహ్మారెడ్డి, గోళ్లపాడు మాజీ సర్పంచ్ పరిమి రత్నం, ముప్పాళ్ళ మండల మాజీ వైసీపీ అధ్యక్షుడు షేక్ రహ్మతుల్లా, లంకెలకూరపాడు మాజీ సర్పంచ్ వై అప్పిరెడ్డి, చాగంటివారిపాలెం మాజీ ఎంపీటీసీ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ముప్పాళ్ళ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జానీబాషా, మాజీ ప్రెసిడెంట్ సైదా తదితరులు ఉన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119, 130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

వైభవంగా సంక్రాంతి సంబరాలు

● ప్రజా వ్యతిరేక జీవోలను భోగి మంటల్లో వేసి దహనం చేసిన కన్నా

సత్తెనపల్లి, జనవరి 14 : పట్టణంలోని 12వ వార్డు వీరాంజనేయ నగర్‌లో వార్డు టీడీపీ నేతలు సతీష్, నవీన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సంక్రాంతి కళ ఉట్టిపడేలా సాంప్రదాయ మైన దుస్తుల్లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోడి పందాలను తిలకించారు. ఆయనతో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు, పలువురు టీడీపీ నేతలు, జనసేన నేతలు కోడి పందాలను తిలకించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల పై భారాలు మోపటం తప్పా చేసిందేమి లేదన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా రాక్షస పాలన రాష్ట్రంలో కొనసాగుతుంద న్నారు. వైసీపీ మేనిఫెస్టో పేపర్లను, ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న జీవో పత్రాలను కన్నా, బొర్రా, టీడీపీ, జనసేన నేతలు భోగి మంటల్లో వేసి తగలబెట్టి నిరసన తెలిపారు. సీఎం జగన్ ఎమ్మెల్యేలను మారుస్తున్నారని, ప్రజలు సీఎంను మార్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు కన్నా, బొర్రాలు బహుమతులు అందించారు. పిల్లలకు భోగి పండ్లు పోశారు. గంగిరెద్దుల విన్యాసాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, కటకం రామకృష్ణ, నూర్ బాషా జానీ బాబు, ఎలినేడి లక్ష్మి తులసీ, బెంగుళూరు టీడీపీ ఫోరం కన్వీనర్ లెనిన్ బాబు, టీడీపీ నేతలు కంభాల వెంకటేశ్వర్లు, పూజల వెంకట కోటయ్య, బొక్కా సంగీతరావు, బండారు నాగరాజు, దోకిన పాపారావు, వక్కంటి అంజయ్, సుధాకరరెడ్డి, షేక్ వలి, దివ్వెల శ్రీనివాసరావు, వర ప్రసాదు, డాక్టర్ వడ్డెంపూడి పవన్, జనసేన నేతలు రంగిశెట్టి సుమన్, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, గట్టు సుజాత, డాక్టర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.


భోగి మంటల్లో ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక జీవోలను తగలబెడుతున్న కన్నా, టీడీపీ నేతలు

ఏపీకి పట్టిన కీడు తొలగిపోవాలి

● ప్రజా వ్యతిరేక జీవో కాపీలు దహనం


జీవోలను దహనం చేస్తున్న శ్రీనివాసరావు, పార్టీ నాయకులు

పిడుగురాళ్ల, జనవరి 14: ఐదేళ్లుగా రాష్ట్రానికి పట్టిన కీడు తొలగిపోయి ప్రజలు సుఖశాంతులతో, పాడి పంటలతో బాగుండాలని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఆదివారం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ, జనసేన పార్టీ నేతల ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాల దృశ్యాలను, వైసీపీ చీకటి జీవో కాపీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. వైసీపీ తెచ్చిన చీకటి జీవోలతో ప్రజలు, పార్టీనేతలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ సంక్రాంతితోనైనా అవన్నీ తొలగిపోయి అందరూ సుఖసంతోషాలతో వుండాలని దేవుడిని కోరుకున్నట్లు యర పతినేని తెలిపారు. గురజాల నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యరపతినేని సాయినిఖిల్, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కొమ్మినేని రామచంద్రరావు, కనిగిరి శ్రీను, షేక్ బాబావలి, గండికోట వెంకటేశ్వర్లు, సయ్యద్ అమీర్‌అలి, ఎల్‌వీఆర్, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాశింసైదా, పిల్లి చెన్నారావు, మందా డేవిడ్, వల్లెపు రామకృష్ణ, పణితి రవి, బొల్లా శ్రీను, గుడె విస్సు, రావిపూడి అనిల్, పాటిబండ్ల శ్రీహరి, చల్లగుండ్ల శ్రీను, జొన్నలగడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం భోగి : యరపతినేని

దాచేపల్లి, జనవరి 14 : భోగి, మకర సంక్రాంతి పండుగలు సంస్కృతి సంప్రదాయాలలో భాగమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గామాలపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు. యరపతినేని మాట్లాడుతూ భోగి, సంక్రాంతి పండుగ అంటే రైతులకు, మహిళలకు అధిక ప్రాధాన్యమన్నారు.

రాష్ట్రానికి పట్టిన చీకటి తొలగాలి : కొమ్మాలపాటి


భోగి మంటల్లో చీకటి జీవోలను తగల బెడుతున్న కొమ్మాలపాటి తదితరులు

పెదకూరపాడు, జనవరి 14 : రాష్ట్రానికి పట్టిన చీకటి తొలగిపోయి వెలుగు రావాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడులో ఆదివారం కొమ్మాలపాటి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైకో జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా అటకెక్కిందని, వ్యవస్థలను కూడా నిర్వీర్యం చేశారని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం భోగి మంటల్లో కాలి పోవాలని, రాష్ట్రాన్ని దుష్ట పాలన నుంచి విడిపించాలని, ప్రజా స్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు కంకణం కట్టుకోవాలని శ్రీధర్ పిలుపు నిచ్చారు. తెల్లవారు జామున జరిగిన భోగి మంటల్లో చీకటి జీవో పత్రాలను మంటల్లో వేసి తగల బెట్టారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలపాటి సతీమణి మాధవిలత, కుమారుడు సాయి సుధాకర్, టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీలు గల్లా బాబూరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, వడ్లమూడి కిషోర్, షేక్ మిలటరీ మౌలాలి, షేక్ మాబూ తదితరులు పాల్గొన్నారు. పెదకూరపాడులోని వాసవి అమ్మవారి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో కూడా కొమ్మాలపాటి, పొట్టి నరసింహారావు, పొట్టి మురళీకృష్ణ, చౌట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన కొద్ది రోజుల్లో అంతం : కొమ్మాలపాటి


టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు, జనవరి 14 : రాష్ట్రంలో అరాచక పాలన కు రోజులు దగ్గర పడ్డాయని, మరో మూడు నెల ల్లో రాక్షస పాలన అంత మవుతుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలం లోని దొడ్లేరు గ్రామానికి చెందిన 30 షెడ్యూల్ కులాల కుటుంబాల వారు కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో ఆదివారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారి మెడలో పసుపు కండువాలు వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. కొమ్మాలపాటి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన రాష్ట్రంలో ఎప్పుడు అంతమవుతుందా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన ఎస్సీ కుటుంబాల వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తమ కాల నీలకు చేసిందేమి లేదని, సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించారని అన్నా రు. పార్టీలో చేరిన వారికి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మొగల్ జాన్ ఆధ్వర్యం వహించగా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాడు బాషా, టీడీపీ నాయకులు శాంతయ్య, పూర్ణ, కోటిబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజల్లో పాల్గొన్న కొమ్మాలపాటి దంపతులు

పెదకూరపాడు, జనవరి 14 : మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్, ఆయన సతీమణి మాధవిలత, కుమారుడు సాయి సుధాకర్, సౌజన్య దంపతులు పెదకూరపాడులోని శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆదివారం పాల్గొన్నారు. శివాలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో, పూలమాలలతో వారిని కొమ్మాలపాటి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ముందుగా గ్రామ పుర వీధుల్లో కొమ్మాలపాటి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ కలియ తిరిగారు. వారి వెంట టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మండల టీడీపీ నేతలు వడ్లమూడి అప్పారావు, పి.వెంకటేశ్వర్లు, మద్దినేని కోటేశ్వరరావు, పెనుముచ్చు రమేష్, నెల్లూరి మల్లిఖార్జున్, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, గంగినేని లీలావతి, షేక్ ముంతాజ్ తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు, పక్కన గాదె వెంకటేశ్వరరావు, బోనబోయిన శ్రీనివాసరావు యాదవ్, హాజరైన యువతీ యువకులు

టీడీపీ, జనసేన అభ్యర్థిగా ఏడోసారి పోటీ చేస్తున్నా

● దాచేపల్లి ఆత్మీయ సమావేశంలో యరపతినేని

పిడుగురాళ్ల, దాచేపల్లి, జనవరి 14 : రానున్న ఎన్నికలలో గురజాల నియోజకవర్గంలో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తాను ఏడవ సారి పోటీ చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గురజాల నియోజకవర్గానికి చెంది దేశ, విదేశాలలో, పలు ప్రముఖ పట్టణాలలో ఐటి రంగం, వి ద్య, వైద్యం, వ్యాపార రంగాలలో స్థిరపడిన వారి కుటుంబసభ్యులతో ఆదివారం దాచేపల్లిలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తన హయాంలో గురజాల నియోజకవర్గంలో 3 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని అన్నారు. చంద్రబాబునాయుడు లాంటి అపార అనుభవం కలిగిన వ్యక్తిని రాష్ట్ర ప్రజలు సీఎం కాకపోవడం వల్ల పడిన ఇబ్బందులను ప్రతి ఒక్కరు గత ఐదేళ్లుగా అనుభవిస్తున్నారన్నారు. పల్నాడుకు చెందిన ఉద్యోగులు, యువతకు రానున్న టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మ రింత కల్పిస్తామని యరపతినేని స్పష్టం చేశారు. గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తామని, 15 వేల మంది యువ తకు ఉపాధి చూపనున్నామన్నారు. కక్ష సాధింపు అనే మాట వినప డకూడదని, అభివృద్దే ధ్యేయంగా పని చేయడమే నా అభిమతమని వివరించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లా డుతూ మన గురజాల.....మన యరపతినేని శీనన్న అనే నినాదంతో అందరం పని చేసి విజయం సాధిద్దామన్నారు. దాచుకునేవారు దోచు కునే వారు నరసరావుపేటకే పరిమితమయ్యేలా చేద్దామన్నారు. జన సేన నేత బోనబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ హలో గురజాల... బైబై కాసు... బైబై వైసీపీ అనేలా ప్రతిఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చూడాలంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ లాంటి వ్యక్తులే అవసరమని తెలిపారు. ముందుగా గాదె వెంకటేశ్వర రావు పుట్టినరోజు కేక్‌ను యరపతినేని, పార్టీ నేతలు కట్‌చేశారు. ఈ సమావేశంలో సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే లా గంగిరెద్దుల కోలాటం, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురజాల నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి...వైసీపీ పాలనలో చేసిన అరాచకాలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో యరపతినేని సతీమణి నాగమణి, తనయులు మహేష్‌బాబు, సాయినిఖిల్, కంచేటి శివ, బొర్రా వెంకటప్పారావు, నాలుగు మం డలాలకు చెందిన యువతీ యువకులు, పార్టీ ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

● పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా


రాజుపాలెం, జనవరి 14 : తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో ఆదివారం నెమలిపురి, రెడ్డిగూడెం గ్రామాలకు చెందిన పలువురు అధికార వైసీపీ వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నెమలిపురికి చెందిన టీడీపీ నాయకులు గంగవరపు రామలక్ష్మణ, గుత్తా వెంకట్రావు, వర్ల శ్రీను, శనగపూల వెంకయ్య, నరసింహారావు, నల్లజర్ల నరసింహారావు, రెడ్డిగూడెం నాయకులు షేక్ నిమ్మకాయల అల్లాభక్షు, ఉప్పలపాటి షేక్ నాగులమీరా, పఠాన్‌వలి ఆధ్వర్యంలో చాలా మంది అధికార వైసీపీ వీడి టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు తదితరులు ఉన్నారు.

కన్నా గెలుపు కోసం పని చేస్తాం

● టీడీపీ ఎస్సీ సెల్ నేతలు

సత్తెనపల్లి, జనవరి 14 : సత్తెనపల్లి నియోజక వర్గంలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయం కోసం పని చేస్తామని టీడీపీ ఎస్సీ సెల్ నేతలు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రజా వేదికలో కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నియోజక వర్గంలో ఎస్సీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలి వేసిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఎస్సీలంతా కన్నా విజయం కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో బొక్కా సంగీతరావు, గుంటూరు ఆశీర్వాదం, అంకాళ్ళ ప్రభుదాసు, బొజ్జా కాంతారావు, శనగపూల నరసింహారావు, వర్ల శ్రీను, పచ్చల నాగేశ్వరరావు, బలిజేపల్లి సురేష్ కుమార్, బండారు నాగరాజు, వాసా వెంకటేశ్వర్లు, నియోజక వర్గంలోని వివిధ మండలాల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

సుఖ సంతోషాలతో లోగిళ్ళు నిండాలి : శౌరయ్య


నాగోతు శౌరయ్య

నకరికల్లు, జనవరి 14 : ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ అందరి ఇళ్ళల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఇల్లు సుఖ సంతోషాలతో లోగిళ్ళు నిండాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య ఆకాంక్షించారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు రాజధాని ప్రాంతమైన మందడంలో ప్రభుత్వం విడుదల చేసిన ప్రజా వ్యతి రేక జీవోలను భోగి మంటల్లో దహనం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృ ద్ధి కోసం టీడీపీ, జనసేన ఒక్క మాట పై, ఒక్క తాటి పై నిలవటం తెలుగు ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని శౌరయ్య అన్నారు. ఈ సంవత్సరం నుంచి తెలుగు ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించే విధంగా పాలన ఉంటుందని, టీడీపీ, జనసేన ప్రభుత్వం ప్రజలకు సంతోషాలను కలిగిస్తుందని ఆయన అన్నారు.

నేడు కుంకలగుంటలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నకరికల్లు, జనవరి 14 : సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం మకర సంక్రాంతి పర్వదినాన ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి ఉంటుందని తెలిపారు.

ధూళిపాళ్ళల్లో భోగి వేడుకలు

సత్తెనపల్లి, జనవరి 14 : మండలంలోని ధూళిపాళ్ళలో పోలేరమ్మ దేవాలయం వద్ద జరిగిన సంక్రాంతి సంబరాల్లో నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు పాల్గొని చిన్నారుల తల పై రేగి పండ్లు పోసి భోగి ఆశీస్సులను అందించారు. గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, నాదెండ్ల నాగేశ్వరరావు, కామినేని నరసయ్య, అద్దెపల్లి రామారావు, జవ్వాజి శ్రీను, ఎల్ వీరాంజనేయులు, శేషాద్రి, చిలకా పూర్ణ, షేక్ ఖాశిం పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న వెంకట్రామిరెడ్డి

మాచర్ల, జనవరి 14: పట్టణంలోని శ్రీఅలివేలుమంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి పండుగ వేడుకల్లో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.


వేడుకల్లో పాల్గొన్న వెంకట్రామిరెడ్డి తదితరులు

కన్నుల పండువగా శ్రీగోదారంగనాథుల కల్యాణం

రాజుపాలెం, జనవరి 14 : రాజుపాలెం గ్రామంలో ఉన్న పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. బాలాజీ టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ పొత్తూరి వేంకటరమ, సుబ్బారావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ నియోజక వర్గ నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీను, తెలుగు రైతు మండల అధ్యక్షులు గుర్రాల జగన్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ వలరాజు, శ్రీను, సాంబయ్య, రమేష్ పాల్గొన్నారు.

● పెదకూరపాడు, జనవరి 14: పెదకూరపాడులోని కోదండ రామాలయంలో, అమరావతిలోని పాండురంగస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో జరిగింది. పెదకూరపాడులో కృష్ణమాచార్యులు, అమరావతిలో పి.రామకృష్ణ మాచార్యులు స్వామి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

● మాచర్ల, జనవరి 14: పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

● దాచేపల్లి, జనవరి 14: దాచేపల్లిలో రంగనాయకుల స్వామి దేవాలయం, నారాయణపురంలోని జ్ఞానమందిరం, కోదండరామస్వామి దేవాలయంలో శ్రీ రంగనాయకుల స్వామి వారి కల్యాణం నిర్వహించా రు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

ముప్పాళ్ళ జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముప్పాళ్ళలోని ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత నాదెండ్ల రాంబాబు ఆదివారం తెలిపారు. మొదటి బహుమతి రూ.20,116, రెండవ బహుమతి రూ.15,116, మూడవ బహుమతి రూ.10,116, నాలుగవ బహుమతి రూ. 5,116 సంక్రాంతిరోజు విజేతలకు ఇస్తామన్నారు.


వాలీబాల్ పోటీలలో పాల్గొన్న జట్లు

టీడీపీ ఆధ్వర్యంలో భోగి మంటలు

క్రోసూరు, జనవరి 14 : మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంద్రు కాశయ్య ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు భోగి మంటలు వేసి సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

దిక్సూచి
DIKSUCHI

భారతదేశపు తొలి సోలార్ అబ్జర్వేటరీ ఉపగ్రహం 'ఆదిత్య ఎల్ 1' నాలుగు నెలల ప్రయాణానంతరం విజయవంతంగా తన గమ్యస్థానమైన లాంగ్రేజ్ పాయింట్-1 (ఎల్ 1) వద్ద గల హాలో ఆర్బిట్‌లో ప్రవేశించింది. ఈ విజయంతో సూర్యుడిని అధ్యయనం చేసేందుకు అబ్జర్వేటరీని పంపిన అయిదో దేశంగా భారత్ నిలిచింది.



ఆదిత్య ఎల్ 1 సోలార్ అబ్జర్వేటరీ

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే

గతంలో అమెరికా, బ్రిటన్, యురోపియన్ స్పేస్ ఏజెన్సీ, జపాన్ తమ అబ్జర్వేటరీ ఉపగ్రహాలను సూర్యుని అధ్యయనానికి పంపాయి.

ఆదిత్య ఎల్ 1 సోలార్ అబ్జర్వేటరీ అంటే?

'ఆదిత్య' అంటే సంస్కృతంలో 'సూర్యుడు' అనీ; ఎల్ 1 అంటే 'లాంగ్రేజ్ పాయింట్ 1' అనీ అర్థం. భూమికి సూర్యునికి మధ్య ఉన్న లాంగ్రేజ్ పాయింట్ 1 వద్ద గల హాలో ఆర్బిట్‌లో ఈ అబ్జర్వేటరీని ప్రవేశపెడతారు. అందుకే దీనికి 'ఆదిత్య ఎల్ 1' అని నామకరణం చేశారు.

సౌర వాతావరణాన్ని, ఖగోళంలో సౌర ప్రభావాలను (సోలార్ డైనమిక్స్) అధ్యయనం చేసేందుకు ఏడు పేలోడ్లతో రూపొందించిన అంతరిక్ష అబ్జర్వేటరీ ఉపగ్రహమే 'ఆదిత్య ఎల్ 1 సోలార్ అబ్జర్వేటరీ'. దీని మొత్తం బరువు 1475 కేజీలు.

లాంగ్రేజ్ పాయింట్ 1 అంటే?

లాంగ్రేజ్ పాయింట్స్ అంటే రెండు ఖగోళ వస్తువుల గురుత్వాకర్షణ బలాలు సమానంగా పనిచేసే ప్రదేశాలు. ఇలా రెండు గురుత్వాకర్షణ బలాలు సమంగా ఆ ప్రదేశాల్లో ఉండడం వల్ల ఏదైనా చిన్న వస్తువు అక్కడ పరిభ్రమించేందుకు కావాల్సిన అభికేంద్ర బలం (సెంట్రిపెటల్ ఫోర్స్) సమకూరుతుంది. అందుకే ఈ లాంగ్రేజ్ పాయింట్స్ వద్ద ఉపగ్రహాలు అతి తక్కువ ఇంధన వినియోగంతో స్థిరంగా పరిభ్రమిస్తాయి.

సూర్యునికి భూమికి మధ్య అయిదు లాంగ్రేజ్ పాయింట్స్ ఉన్నాయి. వీటిలో ఎల్ 1 పాయింట్ నుంచి సూర్యుడిని నిరంతరాయంగా ఎటువంటి అడ్డంకులు(గ్రహణాలు/ఛాయలు) లేకుండా పరిశీలించవచ్చు. ఎల్ 4, ఎల్ 5 పాయింట్లు భూమికి సూర్యునికి మధ్యలో కాక వాటితో త్రిభుజ కోణాకృతితో ఉంటాయి. ఎల్ 2 పాయింట్ భూమికి వెనక, ఎల్ 3 పాయింట్ సూర్యుని వెనక ఉంటాయి. కాబట్టి సూర్యుడి నుంచి భూమి వైపుగా వచ్చే సౌర తుఫాన్‌లను అధ్యయనం చేయాలంటే ఈ రెంటి మధ్య గల ఎల్ 1 పాయింట్ మాత్రమే సరైన ఎంపిక. అందుకే సోలార్ అబ్జర్వేటరీని భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్ 1 పాయింట్ ప్రాంతపు హాలో ఆర్బిట్‌లో దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టారు.

ఆదిత్య ఎల్ 1 ప్రయోగం

ఆదిత్య ఎల్ 1 సోలార్ అబ్జర్వేటరీని 2023 సెప్టెంబరు 2న శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్‌వీ-ఎక్స్ఎల్(సీ 57) రాకెట్ ద్వారా ప్రయోగించారు. 127 రోజుల ప్రయాణం తరవాత ఇది 2024 జనవరి 6న గమ్యస్థానాన్ని చేరింది. భూమి నుంచి 15 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడిని పరిశీలించేందుకు, భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్ 1 పా యింట్ వద్ద ఒక స్థిర దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఈ అబ్జర్వేటరీ పరిభ్రమిస్తూ ఉంటుంది. అంతేతప్ప ఈ అబ్జర్వేటరీ గానీ అందులోని పేలోడ్లు కానీ సూర్యుని పైకి/సమీపానికి వెళ్లవు. అంటే భూమికి సూర్యునికి మధ్య గల దూరంలో కేవలం ఒక శాతం దూరం వరకు మాత్రమే ఇది ప్రయాణిస్తుంది.

ఆదిత్య ఎల్ 1 విజయవంతంగా పూర్తిచేసిన దశలు

ఈ ప్రయోగంలో ఆదిత్య ఎల్ 1 మొత్తం మూడు దశలను పూర్తిచేసి నిర్దేశిత కక్ష్యను చేరింది.

తొలిదశ: ఎల్ 1 వైపు సుదీర్ఘ ప్రయాణం సాగించేందుకు కావాల్సిన వేగాన్ని(వెలాసిటీ) సంపాదించేందుకు 16 రోజులపాటు భూ నిమ్న కక్ష్య(లో ఎర్త్ ఆర్బిట్)లో దీర్ఘవృత్తాకారంలో తన పరిధిని ప్రతి ఆవృత్తానికీ క్రమంగా పెంచుకుంటూ భూమి చుట్టూ అయిదు పరిభ్రమణలు పూర్తిచేసింది. ఒక రాయికి తాడు చుట్టి తిప్పుతూ కావాల్సిన వేగం సాధించినట్లుగా దీనిని నిర్వహించారు. భూమి నుంచి ఎల్ 1కు నేరుగా చేరేందుకు పీఎస్ఎల్‌వీ-ఎక్స్ఎల్ సామర్థ్యం సరిపోదు కనుక అదనపు సామర్థ్యం కోసం ఇస్రో ఈ వ్యూహాన్ని అనుసరించింది.

రెండో దశ: ఎల్ 1 వైపు ప్రయాణించేందుకు కావాల్సిన వేగం సాధించిన తరవాత 'ఆన్ బోర్డ్ ప్రొపల్షన్'ను వినియోగించి శాస్త్రవేత్తలు దీనిని సంధించారు. ఈ క్రమంలో ఉపగ్రహం భూమ్యాకర్షణ శక్తిని దాటి ఎల్ 1 వైపు 110 రోజులు ప్రయాణించింది. దీనిని 'క్రూయిడ్ ఫేజ్' అంటారు.

మూడో దశ: ఉపగ్రహం ఎల్ 1 సమీపానికి చేరాక ఒక పరిభ్రమణం చేసి భూమి, సూర్యుల మధ్య ఎల్ 1 చుట్టూ సమాంతర(దీర్ఘవృత్తాకార) కక్ష్యను ఏర్పరచి అయిదేళ్లపాటు ఆ కక్ష్యలో పరిభ్రమిస్తూ సూర్యుడిని నిరంతరం పరిశీలిస్తూ ఉంటుంది.

ఆదిత్య ఎల్ 1లోని పరికరాలు-వాటి పరిశోధనలు

ఈ అబ్జర్వేటరీ ఉపగ్రహంలో దేశీయంగా తయారు చేసిన ఏడు పేలోడ్స్ ఉన్నాయి. వీటిలో అయిదింటిని ఇస్రో తయారుచేయగా రెంటిని ఇస్రో సహకారంతో దేశంలోని విద్యా సంస్థలు తయారు చేశాయి.

ఈ పేలోడ్లలో నాలుగు రిమోట్ సెన్సింగ్ తరహా పేలోడ్లను సూర్యుని వైపుగా కేంద్రీకరించి నిరంతరం సూర్యుడిని పరిశీలించేందుకు ఉద్దేశించారు. మూడు ఇన్ సిటూ తరహా పేలోడ్లు ఉపగ్రహం వెనక భాగంలో ఉండి ఎల్ 1 ప్రాంతంలో సౌర ప్రభావాలను(ఖగోళంలో సోలార్ డైనమిక్స్) అధ్యయనం చేస్తాయి.

ఆదిత్య ఎల్ 1 ప్రయోగ లక్ష్యాలు-ఉపయోగాలు

- సూర్యుని ఉపరితలంలో సంభవించే భారీ పేలుళ్లు, సౌర తుఫాన్‌ల తీరును అధ్యయనం చేసేందుకు వాటిని వెంటనే పసిగట్టి అంతరిక్ష శాటిలైట్లను, భూమి మీద ఉన్న సమాచార వ్యవస్థలను రక్షించేందుకు ఈ అబ్జర్వేటరీ ఉపగ్రహం సహకరిస్తుంది.
- సౌరకుటుంబంలో శక్తికి కేంద్రంగా గ్రహాలకు మూలాధారంగా ఉన్న సూర్యుని అధ్యయనం చేయడం ద్వారా విశ్వం, సౌర కుటుంబం పుట్టుక-అంతాల సమాచారాన్ని సేకరించవచ్చు.
- మనకు అతి దగ్గరగా ఉన్న సూర్యుని అధ్యయనం ద్వారా కేంద్రక సంలీన చర్యలను పరిశీలించి తద్వారా నేటి క్లీన్ ఎనర్జీ పరిశోధనల్లో మరింత పురోగతి సాధించవచ్చు.
- సౌర తుఫాన్‌లు, సౌర జ్వాలలు, అయస్కాంత క్షేత్రాలు, ఎనర్జిటిక్ అయాన్లు, కరోనల్ మాస్ ఎజెక్షన్స్, అత్యధిక ఉష్ణోగ్రతల ఆవిర్భావం, ప్రసరణ, సౌర వాతావరణంలోని వైవిధ్యాల సమాచారాన్ని నిర్దిష్టంగా తెలుసుకోవచ్చు.

పేలోడ్స్ వివరాలు

రిమోట్ సెన్సింగ్ పేలోడ్స్

విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్: ఇది సూర్యుని బాహ్య వాతావరణానికి చెందిన కరోనా ప్రాంతాన్ని అధ్యయనం చేస్తుంది. సూర్యుని ఉపరితలంలో సంభవించే భారీ పేలుళ్లు, సౌర తుఫాన్‌ల తీరును పరిశీలిస్తుంది.

సోలార్ అల్ట్రా వయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్: అతినీలలోహిత కాంతి ప్రాంతంలో ఫొటోస్ఫియర్, క్రోమో స్ఫియర్‌ల చిత్రాలను తీయడంతోపాటు సూర్యకిరణాలు/కాం తిపుంజాల్లోని వ్యత్యాసాలను పరిశీలిస్తుంది. దీనిని ఇస్రో సహకారంతో ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్(పుణె) అభివృద్ధి చేసింది.

సోలార్ లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హై ఎనర్జీ ఎల్ 1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్: ఈ రెండు పేలోడ్లు సూర్యుడి నుంచి ఉద్భవించే ఎక్స్‌రే జ్వాలలను అధ్యయనం చేస్తాయి. వీటిని ఇస్రోకు చెందిన యూఆర్.రావు శాటిలైట్ సెంటర్(బెంగళూరు) తయారు చేసింది.

ఇన్ సిటు పేలోడ్స్

ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య: ఈ పేలోడ్లు సోలార్ పవనాలను, ఎనర్జిటిక్ అయాన్లను ఖగోళంలో వాటి శక్తి వ్యాప్తిని అధ్యయనం చేస్తాయి. ఏఎస్‌పీఈఎక్స్‌ను అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ సంస్థ, పీఏపీఏని తిరువనంతపురంలోని స్పేస్ ఫిజిక్స్ ల్యాబొ రేటరీ విక్రం సారాభాయి స్పేస్ సెంటర్ తయారు చేశాయి. ఈ రెండు సంస్థలు ఇస్రోకు చెందినవి.

మాగ్నటోమీటర్: ఎల్ 1 వద్దగల అంతర్‌గ్రహ అయస్కాంత క్షేత్రాలను కొలిచే సామర్థ్యం దీనికి ఉంది. దీనిని ఇస్రోకు చెందిన ల్యాబొరేటరీ ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్(బెంగళూరు) అభివృద్ధి చేసింది.



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

హైదరాబాద్ నార్మ్‌లో పీజీడీఎం

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ఐకార్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నార్మ్)- 'పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్)' ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. మొత్తం 66 సీట్లు ఉన్నాయి. అకడమిక్ మెరిట్, అనుభవం, క్యాట్/సీమ్యాట్ స్కోర్, అనలిటికల్ రైటింగ్ స్కిల్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి నాలుగేళ్ల డిగ్రీ(అగ్రికల్చర్/అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్/కమర్షియల్ అగ్రికల్చర్/అగ్రికల్చరల్ మార్కెటింగ్ అండ్ కోఆపరేషన్/అగ్రికల్చరల్ ఇంజనీరింగ్/అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ/డెయిరీ సైన్స్/ఫిషరీస్/ఫుడ్ టెక్నాలజీ/ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్/ఫారెస్ట్రీ/హార్టికల్చర్/సెరీకల్చర్/వెటర్నరీ సైన్సెస్/హోం సైన్స్/కమ్యూనిటీ సైన్స్/అగ్రికల్చరల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి.
పదోతరగతి నుంచి డిగ్రీ స్థాయి వరకూ ప్రథమ శ్రేణి మార్కులు ఉండాలి. క్యాట్ 2023/సీమ్యాట్ 2024 స్కోర్ తప్పనిసరి.

- క్యాట్ 2023/సీమ్యాట్ 2024 స్కోర్‌కు 30 శాతం, స్కిల్ టెస్ట్ స్కోర్‌కు 10 శాతం, గ్రూప్ డిస్కషన్ స్కోర్‌కు 20 శాతం, ఇంటర్వ్యూ స్కోర్‌కు 20 శాతం, అకడమిక్ మెరిట్‌కు 10 శాతం, అనుభవానికి 5 శాతం, డైవర్సిటీ ఫాక్టర్‌కు 5 శాతం వెయిటేజీ ఇస్తారు.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** naarm.org.in

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



నరసరావుపేటలో టీడీపీ నేత డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద బారులు తీరిన పేదలు

పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్

● నరసరావుపేటలో 150 రోజులుగా టీడీపీ నేత డాక్టర్ కడియాల నిర్వహణ

నరసరావుపేట, జనవరి 14: తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. ఈ నేపథ్యంలో పేదల కడుపు నింపేందుకు నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులో టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. 150 రోజులుగా, రోజుకు 500 మందికి భోజనం అందజేస్తున్నారు. జూలై నెలలో క్యాంటీన్‌ను ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ తరపున అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తున్నది డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలిపారు. పట్టణంలో చిరు వ్యాపారులు వందమందికి పైగా రూ.10 లక్షల వ్యయంతో తోపుడు బండ్లు పంపిణీ చేశామని, పేదల కోసం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని డాక్టర్ కడియాల లలిత్ తెలిపారు.



సంతగుడిపాడు బీసీ సదస్సులో పాల్గొన్న అరవిందబాబు, గోనుగుంట్ల కోటేశ్వరరావు

బీసీలను మోసం చేసిన ఘనత వైసీపీదే

● డాక్టర్ అరవిందబాబు

రొంపిచర్ల, జనవరి 14: బీసీలను మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవింద బాబు తెలిపారు. మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో శనివారం రాత్రి జయహో బీసీ పేరుతో కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బీసీలపై నమ్మకంతో ఈ సీట్లు కేటాయిస్తున్నారని, వారిని గెలిపించి చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. తెలుగుదేశం పార్టీ వచ్చాక బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దమ్మాటి మల్లికార్జున, కొర్నెపాటి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

50 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరిక



పార్టీ కండువాలు కప్పుతున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 14: వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు టీడీపీ అండగా ఉండటంతో పాటు, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలోని 2వ వార్డు సీతయ్యనగర్‌లో వైసీపీకి చెందిన సుమారు 50 కుటుంబాలు జీవీ ఆంజనేయులు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి జీవీ ఆంజనేయులు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఉపాధ్యాయుల అణచివేతపై యూటీఎఫ్ నేతల నిరసన

చిలకలూరిపేట, జనవరి 14: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) సంఘం పిలుపు మేరకు ఆదివారం స్థానిక యూటీఎఫ్ నేతలు శాఖ గ్రంథాలయం వద్ద ప్రభుత్వం వివిధ సందర్భాల్లో ఉద్యమాలకు అణచి వేతకు సంబంధించిన పేపర్ క్లిపింగ్‌లను, వివిధ సందర్భాల్లో పోలీసులు జారీ చేసిన నోటీసు ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి కే తిరుపతిస్వామి, యూటీఎఫ్ నాయకులు షేక్ మహమ్మద్ యాసిన్, ఏ చెన్నకేశవ, టీ సత్యనారాయణ, బిట్ర నాగేశ్వరరావు, బీ కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాలలో భోగి మంట వేస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి, జేసీ శ్యాంప్రసాద్

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

భోగి మంటలు.. రేగిపళ్లు.. రంగుల రంగవల్లులు.. బొమ్మల కొలువులు.. ఎగిరే గాలిపటాలు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలు.. ఘుమ ఘుమలాడే పిండివంటలతో సంక్రాంతి పండక్కి స్వాగతం పలుకుతూ, వెలుగుల ఉత్తరాయణాన్ని ఆహ్వానించే భోగభాగ్యాల భోగిని పల్లెలు, పట్టణాల్లో చిన్నాపెద్ద తేడాలేకుండా అందరూ ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునే పట్టణాలు, పల్లెల్లో ప్రధాన కూడళ్లతో పాటు ఇళ్ల ముంగిళ్లలో భోగి మంటలువేసి సంక్రాంతి సంబరాలను వేడుకగా ఆదివారం ప్రారంభించారు. మహిళలు తమ ఇళ్ల ముందు ఒకరికొకరు పోటీపడి భోగి ముగ్గులతో వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఆ ముగ్గుల్లో గొబ్బెమ్మలను అలంకరించారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా గాలిపటాలను ఎగురవేసి ఆనందోత్సాహాలను వ్యక్తంచేశారు. వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో గోదాదేవి కల్యాణాలు వైభవంగా జరిగాయి. జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో పెద్దఎత్తున భోగిమంటలు నిర్వహించారు. భోగి మంటలు వద్ద యువకులు నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ఎన్‌జీవో కాలనీ, వెంకటేశ్వరస్వామి ఆలయం, కోటప్పకొండ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారికి వైభవంగా కల్యాణోత్సవాలు నిర్వహించారు. పాండురంగస్వామి ఆలయం, పాతూరు, మునిసిపల్ కార్యాలయంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ధనుర్మాస ముగింపు పూజలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో అధికారికంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నారు. కలెక్టర్ శివశంకర్ లోతేటి, జేసీ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులు సంబరాలలో పాల్గొన్నారు. ప్రకాష్ నగర్ రిక్షాసెంటర్ తదితర ప్రాంతాల్లో జరిగిన భోగి మంటల కార్యక్రమాల్లో పాల్గొని యవకులతో కలసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నృత్యం చేశారు.

సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధి

యడ్లపాడు, జనవరి 14: తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని తెలంగాణ రాష్ట్రం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. కుటుంబ సభ్యులతో కలసి యడ్లపాడు గ్రామానికి వచ్చిన ఆయన పుడమి బిల్డర్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక రచ్చబండ సెంటర్‌లో ఏర్పాటుచేసిన భోగిపండుగ వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గాంధీ భార్య శ్యామలాదేవి, కుమారుడు పృథ్వీ, కోడలు డాక్టర్ భార్గవిచౌదరి, ముత్తవరపు అరుణకుమారి, ముత్తవరపు రామారావు, పద్మారావు, జరుగుల శంకరం, నంబూరి శ్రీనివాసరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన సాతులూరులో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించారు.

● రొంపిచర్ల: మండంలోని రొంపిచర్లలోని పడమటిపాలెంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా కాకతీయ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు.

● వినుకొండ టౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిరుపేద హృదయాల్లో సంతోషాన్ని నింపేందుకు పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ఆదివారం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో మన ఊరు-మన ఆట కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో సుమారు 100మంది మహిళలు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రతిఒక్కరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, ఏనుగుపాలెం సర్పంచ్ ఎం.ఆంజనేయులు, డీసీ కొండలు, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● వినుకొండటౌన్: మండలంలోని కోటప్పనగర్‌లో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆదివారం పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరులో భోగి పండుగ సందర్భంగా కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో మహళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అదే విధంగా వేణుగోపాల స్వామి దేవాలయంలో కోలాట ప్రదర్శన, పౌరాణిక నాటకలు నిర్వహించారు.

టీడీపీ కార్యాలయం వద్ద భోగి మంటలు

ప్రజా వ్యతిరేక జీవోలు, టీడీపీ నేతలపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల దహనం



టీడీపీ నాయకులపై నమోదు అయిన ఎఫ్ఐఆర్ ప్రతులను భోగి మంటలలో దహనం చేస్తున్న డాక్టర్ చదలవాడ, టీడీపీ నాయకులు

నరసరావుపేట టౌన్, జనవరి 14: నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద కార్యకర్తలు, నాయకులు ఆదివారం భోగిమంటలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా హాజరై జగన్‌రెడ్డి రౌడీ రాజకీయాలతో ఆంధ్రరాష్ట్రానికి కీడు పట్టిందని, ఈ సంక్రాంతితో కీడు వదలి రాష్ట్రం చంద్రబాబునాయుడు నాయకత్వంలో వెలగాలనే సంకల్పంతో భోగిమంటల వేడుకలు నిర్వహించామన్నారు. భోగి మంటలలో వైసీపీ ప్రభుత్వ చీకటి జీవోలను, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేశ్, టీడీపీ నాయకులపై పెట్టిన అక్రమ కేసుల ఎఫ్ఐఆర్ ప్రతులను భోగి మంటలలో వేసి టీడీపీ, జనసేన శ్రేణులు ఉత్సవాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ప్రజలందరికీ భోగిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగిమంటలు ప్రగతికి కాంతులని, జగన్‌రెడ్డి చీకటి పాలనను భోగి మంటల వెలుగులలో తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ కష్టనష్టాలు తొలగిపోయి స్వేచ్ఛాయుతమైన జీవితం గడపాలంటే అవినీతి, అక్రమార్కుడైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఓడించి తరిమికొట్టాలన్నారు. వైసీపీ పాలన అంతానికి సంక్రాంతి ఆరంభం కావాలని, వైసీపీ పతనం పునాదులపై ప్రజల ఆనందాలు వెల్లివిరియాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవీంద్ర, మాబు, కరిముల్లా, కొప్పూరి బాబు, శీలు బాబురావు, అల్లంశెట్టి మోహనరావు, సంజీవరావు, వనమా శివ, డాక్టర్ రామ్‌ప్రసాద్, డాక్టర్ పీర్ సాహెబ్, న్యాయవాది చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతుల దహనంతో అంగన్‌వాడీల నిరసన



శివయ్యస్థూపం వద్ద భోగి మంటలు వేస్తున్న టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, అఖిలపక్ష పార్టీల నాయకులు

చిలకలూరిపేట, జనవరి 14: స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద అంగన్‌వాడీలు, వివిధ సంఘాల నాయకులు తెల్లవారుజామునే వారి అణచివేతకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఆదివారం దీక్షా శిబిరంలో అంగన్‌వాడీలు తమ దీక్షలను కొనసాగించారు. ఇదిలాఉండగా అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా ముద్రించిన కరపత్రాలను ఆదివారం పలు గ్రామాల్లో ప్రజాసంఘాల నాయకులు, కౌలు రైతుసంఘం నేతలు పంపిణీ చేశారు. ఎస్మా చట్టాన్ని తక్షణం రద్దుచేసి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఎస్.లూథర్, ఎం.విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: భూసేకరణ చట్టం ఉపసంహరించుకోవాలని, అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా జీవోను రద్దుచేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం గాంధీపార్కు వద్ద భోగి మంటలలో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవోలను టీడీపీ, సీపీఐ, జనసేన, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ, ఎంఐఎం, బీసీ సంక్షేమ సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా సమన్వయకర్త గోదా జాన్‌పాల్, జనసేన జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద్, అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ రవూఫ్, గుప్తా శ్రీకాంత్, ఆర్‌కే యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, ఎంఐఎం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సీపీఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ చిన్నసైదా, డేవిడ్, జక్రం, శివ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం అంటూ సంతకాల సేకరణ

సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. జగనన్నకు చెబుదాం అంటూ సంతకాల సేకరణ చేశారు. సమ్మె శిబిరం వద్ద జగనన్నకు చెబుదాం సంతకాల సేకరణ కార్యక్రమం సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ ప్రారంభించారు. కోటి సంతకాలు సేకరించి ప్రభుత్వానికి పంపుతామని, అప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని విజ్ఞప్తిచేశారు. అంగన్‌వాడీలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కేపీమెటిల్డాదేవి, ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వ రి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డీ శివకు మారి, సీఐటీయూ మండల అధ్యక్షుడు షేక్ సిలార్ మసూద్, బీ నిర్మల, యు పద్మసాయి, బీవీ రమణ, డీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: టీడీపీ ఆధ్వర్యంలో మండలంలోని గణపవరం, సాతులూరు, అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామాల్లో వేసిన భోగి మంటల్లో ప్రజావ్యతిరేక జీవోల ప్రతులను మంటల్లో వేసి దహనం చేశారు. కార్యక్రమాల్లో మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు పి.హనుమంతరావు, శేషయ్య, జె.వసంతరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: రాష్ట్రానికి పట్టిన కీడు తొలగి ఏపీ వెలగాలంటూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక శివయ్యస్థూపం సెంటర్‌లో ఆదివారం భోగి మంటలను వేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు పట్టినపీడ పోవాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తొలగిపోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రతి పల్లె గడప కళకళలాడాలంటే జనసేన, టీడీపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం విడుదల చేసిన అక్రమ జీవోలను భోగి మంటల్లో వేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, షమీమ్, అయూబ్‌ఖాన్, పి.వి.సురేష్, సుంకర శ్రీను, పత్తి పూర్ణ, హనుమంతరావు, గోల్డ్ కరిముల్లా, ఆచారి, న్యాయవాదులు సైదారావు, రామకోటేశ్వరరావు, జనసేన, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే శంకుస్థాపనలు: జీవీ

వినుకొండటౌన్, జనవరి 14: వరికపూడిశెల ప్రాజెక్టుకు రూ.1670 కోట్లు నిధులు కేటాయించి ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రూబెన్ అధ్యక్షతన ఆదివారం అఖిలపక్షం పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వరికపూడిశెల ప్రాజెక్టులో బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాలను కలిపి రూ.350కోట్లు నిధులు కేటాయించామని, ప్రభుత్వం మారడంతో జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో వరికపూడిశెల ప్రాజెక్టు పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించి పనులు ప్రారంభించలేదని విమర్శించారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ నెల 21వ తేదీన అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వరికపూడిశెల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడం జరుగుతుందని అన్నారు.

17 కుటుంబాలు జనసేనలో చేరిక

వినుకొండ టౌన్, జనవరి 14: ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం రావాలంటే జనసేన, టీడీపీ సంయుక్త ప్రభుత్వం రావాలని వినుకొండ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బొల్లాపల్లి మండలం సరికొండపాలెం తండాకు చెందిన విద్యాకమిటీ చైర్మన్‌తో పాటు 17 కుటుంబాలు వైసీపీ నుంచి జనసేన పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కప్పి ఆహ్వానించారు.

రసవత్తరంగా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

ఈపూరు, జనవరి 14: మండలంలోని ముప్పాళ్ళలో రైతుమిత్ర కబడ్డీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలు రసవత్తరంగా మారాయి. కర్ణాటక జూనియర్ జట్టుపై ముప్పాళ్ళ జట్టు, ఢిల్లీ జట్టుపైన ఝార్ఖండ్, హర్యాణా రూతక్‌పై హర్యాణా జట్టులు గెలుపొందాయి.

కారుమంచి తెలుగు యువత ఆధ్వర్యంలో ...

కారుమంచి (శావల్యాపురం) జనవరి 14: మండలంలోని కారుమంచిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో పురుషులు, మహిళలలకు ఆదివారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. మొత్తం 6పురుషుల జట్లు, 2మహిళల జట్లు కబడ్డీ పోటీలలో పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో సీబీఎస్ ఆర్మీ, ఎన్టీఆర్ వారియర్స్ జట్లు ఫైనల్‌కు చేరగా 24/7 జట్టు తృతీయస్థానం సాధించింది.

నేడు స్పందన రద్దు

నరసరావుపేట లీగల్, జనవరి 14: సంక్రాంతి సందర్భంగా పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం రద్దు చేసినట్టు జిల్లా ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో ఆదివారం తెలిపింది. ప్రజలు ఈ అంశాన్ని గమనించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వైభవంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం

చిలకలూరిపేట, జనవరి 14: పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలో ఉన్న పద్మావతి గోదా సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని. చిలకలూరిపేట నియోజక వర్గ వైసీపీ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

● నాదెండ్ల: మండలంలోని సాతులూరులో రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి శాంతి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శివనాగేశ్వరరావు కుమార్తెలు స్వామివారికి సారె సమర్పించారు. పూజారి భరద్వాజ ఆధ్వర్యంలో దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు.

● వినుకొండ: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని భవనాసి మల్లికా ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్‌పీ కాలనీ ఆవరణలో గోదారంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అహోబిలం రామానుజ స్వామి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణతో స్వామివారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సతీమణి ఆదిలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు కుటుంబసమేతంగా పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

నేడు రంగవల్లుల పోటీలు

యడ్లపాడు, జనవరి 14: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు సోమవారం రంగవల్లుల పోటీలు, గ్రామీణ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు పుడమి బిల్డర్స్ అధినేత, తెలుగు నాటక కళాపరిషత్‌ల సమ్మేళనం (వేదిక) చైర్మన్ ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2గంటలకు రచ్చబండ సెంటర్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

50 మంది బ్రాహ్మణులకు నూతన వస్త్రాల బహూకరణ

చిలకలూరిపేట, జనవరి 14 : చిలకలూరిపేట ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విజ్ఞాన విహార్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50మంది బ్రాహ్మణులకు నూతన వస్త్ర బహూకరణ జరిగింది.

21న మండలిలో మాస్టారు పుస్తకావిష్కరణ

చిలకలూరిపేట, జనవరి 14: ఈ నెల 21వ తేదీ మాజీ ఎంఎల్‌సీ వీ బాలసుబ్రహ్మణ్యం రాసిన మండలిలో మాస్టారు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కే లక్ష్మణరావు తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుంటూరులోని ఎన్‌జీవో కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.